
# విద్యార్థులకు ఇంతవరకు యూనిఫామ్ పంపిణీ చేయని ప్రభుత్వం

● **బిజెపి జిల్లా కార్మిక విభాగం జిల్లా కో కన్వీనర్ నరేందర్ గౌడ్**



**మునుగోడు- ఆగస్టు 4 (సత్యనిష్ఠ)**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పాఠశాలు ప్రారంభమైన రోజులు గడుస్తున్న యూనిఫాం.షూ.నోటు బుక్స్.బ్యాగులు.కిట్లు అందిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేటి వరకు ఇవ్వలేదుని బిజెపి కార్మిక విభాగం ( లేబర్) సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలు ప్రారంభమై నేటికి నెల న్నరర్థయిన స్కూల్ విద్యార్థులకు ఇవ్వకపోవడం దీర్ఘమైన ఆలోచనలు ఏమిటిని విద్యాశాఖ మంత్రి లేక విద్యార్థుల సమస్యలు పట్టించుకోని మంత్రి లేదుని పాఠశాల ప్రారంభమై నెలలు గడుస్తున్నా నేటి వరకు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నియమించిలని కోరారు.

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

05 బుధవారం ఆగస్టు 2026 పేజీలు: 3


# భూ- రీ సర్వే కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నం

● **జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్**

**మర్రిగూడ-సత్యనిష్ఠ**



మంగళవారం మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో రైతులతో ఆయన మాట్లాడుతూ గ్రామ శివారు భూములు, గ్రామ కంఠం భూములు, ప్రభుత్వ భూములు, రైతుల పట్టా భూములు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే పురోగతిని పరిశీలిస్తున్నామని అత్యాధు నిక శాటిలైట్ రోవర్ సాంకేతికతతో గ్రామంలోని ప్రతి భూమిని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీ-సర్వే చేస్తున్నామని కలెక్టర్ రైతులతో తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ కేటాయించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీ-సర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామంలోని రైతులం దరూ ఈ సర్వేను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలు, ఆధారాలతో సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు, సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్కడికక్కడే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ స్వప్న, ఉప సర్పంచ్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, గ్రామ రైతులు ఉన్నారు.

# శభాష్ ఎస్పీ నర్సింహ-

## సెల్ ఫోన్ బాధ్యతలు ఆనందం వ్యక్తం చేశారు

**సూర్యాపేట (సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 102 నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నా రన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి



**కోదాడ - ఆగస్టు 4 (సత్యనిష్ఠ),** నడిగూడెం మండలంలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కరివిరాల గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షుడు చింతలపాటి రాజేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని 4000 రూపాయల పింఛన్ ,10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 2 నుండి 18 వ తారీకు వరకు బస్సు యాత్రకు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా కోరుచున్నాం ఈ యొక్క కార్యక్రమంలో రామయ్య, పుల్లయ్య, చలపతి, వెంకన్నలు, కాటమయ్య,కోటయ్య, పాపయ్య, సుధాకర్, ఉపేందర్, వెంకటేష్, అశోక్ , నరేష్, సతీష్, పాల్గొన్నారు.


# వారాంతపు సంతను, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● **ఏఎంసి చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్**



కోదాడ - ఆగస్టు 4 (సత్యనిష్ఠ), సూర్యాపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామాభివృద్ధి కృషి చేస్తామని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరపమ్మ సుధీర్, నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను మండల వ్యాప్తంగా ప్రజలందరూ సద్వినియోగం చేసు కోవాలని, మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారాంతపు సంతను ప్రారంభించారు. మండలం లోని పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు వారాంతపు సంత ఎంత గానో ఉపయోగ పడుతుందని తెలిపారు. మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల సహకారం తో కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రనికి మండల ప్రజాలకి ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. సర్పంచ్ దున్నా శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన తాజా కూరగాయ లను సరసమైన ధరలకు అందించా లని వ్యాపారస్తులను కోరారు. గ్రామ ప్రజల ఆకాంక్షల మేరకే గ్రామంలో సంత ఏర్పాటు చేశామని ప్రజలందరూ ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో, గ్రామ ప్రజలందరికీ సహకారంతో పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డు సభ్యులు లింగయ్య మనిషా, విజయ నాగరాజ్, రామకృష్ణ, సరస్వతి రాము, సతీష్ కుమార్, శైలజ సతీష్, మహేందర్ ప్రసాద్ మాదవి గోపినాద్, మాజీ సర్పంచులు, గద్దం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, చల్లంచర్ల సత్యనారాయణ, దున్న సుధాకర్, మాజీ ఎంపిటిసి పందిరి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జానిమియా మృతి




సూర్యాపేట(సత్యనిష్ఠ జిల్లా ప్రతినిధి గౌస్)

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ ఎస్.కే.జానీమియా గుండెపోటు రావడంతో మరణించారు. పలువురు ఉద్యోగస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## మైక్ నాగుల్ కుటుంబానికి, రూ 60 వేల ఆర్థిక సాయం అందజేత

- **నాగుల్ మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు**



**కోదాడ – ఆగస్టు 4 (సత్యానిష్ఠ),** కోదాడ పట్టణ సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకుడు మైక్ నాగుల్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, ఆయన కుటుంబా నికి పార్టీ నాయకులు భరోసా నిచ్చారు. మంగళవారం టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ ఇతర నాయకులతో కలసి మైక్ నాగుల్ నివాసానికి వెళ్లారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం రూ.60,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో పట్టణ ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షు డిగా మైక్ నాగుల్ అనేక పదవులు నిర్వహించి పార్టీకి విశేష సేవలందించారని కొని యాడారు. కోదాడ నుంచి తిరుపతి వరకు సైకిల్ యాత్ర చేపట్టి అందరి మన్ననలు పొందారని, ప్రతి ఎన్నికల్లోనూ పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, జనపనేని కృష్ణ, కట్ట సతీష్, వనపర్తి నాగేశ్వరరావు, చాపల శ్రీను, గంధం రామకృష్ణ, గౌని శ్రీను, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉప కార్మిక కమిషనర్‌ని కలిసిన నరేందర్ గౌడ్



మునుగోడు–ఆగస్టు 4( సత్యనిష్ఠ)

నల్లగొండ జిల్లా ఉప కార్మిక కమీషనర్ ఎన్ చంద్రశేఖర్ గౌడ్ ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి లేబర్ సమస్యలపై చర్చించిన బిజెపి కార్మిక విభాగం ( లేబర్) సెల్ జిల్లా కో కన్వీనర్ మాదగోని నరేందర్ గౌడ్.

# బ్రతుకు భారమైతే...చావూ శాపమేనా?

- **గడగోజు రవీంద్రాచారి, జర్నలిస్టు, రచయిత**



**నల్లగొండ– ఆగస్టు 3 (సత్య నిష్ఠ)**

ముందు చూస్తే నుయ్యి... వెనుక చూస్తే గొయ్యి. నేడు పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల బతుకు అచ్చం ఈ సామెతను తలపిస్తోంది. జీవితాంతం జానెడు పొట్ట నింపుకోవడానికి శ్రమించిన మనిషి... కన్నుమూశాక తన చివరి ప్రయాణానికే జానెడు జాగ కోసం, అంతిమ సంస్కారాల కోసం కుటుంబం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఆత్మీయుడిని కోల్పోయిన బాధలో ఉన్న కుటుంబం... ఆ కన్నీళ్లు ఆరకముందే అంత్యక్రియల ఖర్చుల కోసం అప్పులు వెతుక్కోవాల్సి రావడం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదు; మన సమాజంలోని సామాజిక, ఆర్థిక వాస్తవాలకు అద్దం పడుతోంది.

ఈ సమాజంలో ప్రతి మనిషికి పుట్టుక, మరణం సహజం. కానీ మరణానంతరం అందరికీ సమాన గౌరవం లభించడం లేదు. సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. అద్దె ఇళ్లలో మృతదేహాన్ని తీసుకురావడానికి యజమానులు నిరాకరించే సందర్భాలు కనిపిస్తున్నాయి. దీంతో ఇంటి బయటే టెంట్లు వేసి చివరి దర్శనాలు నిర్వహించి, అనంతరం ప్రభుత్వ వైకుంఠధామాల్లో అంత్యక్రియలు చేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఇవి సమాజం ఆలోచించాల్సిన వాస్తవాలు. సంపన్నులకూ, పేదలకూ మధ్య ఉన్న అంతరం బతికున్నప్పుడే కాదు... మరణానంతరం కూడా కనిపిస్తోంది. సంపన్నుల అంతిమ సంస్కారాలు వారి ఆర్థిక స్థాయికి అనుగుణంగా ఘనంగా జరుగుతుంటే, పేద కుటుంబాలు మాత్రం చివరి వీడ్కోలు పలికేందుకే అప్పుల పాలవుతున్నాయి. జీవించడానికి డబ్బు అవసరమనేది జగమెరిగిన సత్యం. కానీ మరణానికీ భారీ వ్యయం తప్పనిసరి కావడం నేటి సామాజిక, ఆర్థిక పరిస్థితులను స్పష్టంగా తెలియజేస్తోంది. పుట్టుకకు ఖర్చు... చదువుకు ఖర్చు... వైద్యానికి ఖర్చు... జీవనానికి ఖర్చు... చివరికి మరణానికీ ఖర్చే. పేదవాడి జీవితం అప్పుతో మొదలై, అప్పుతోనే ముగుస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబాలకు ఒక మరణం ఆర్థికంగా కోలుకోలేని దెబ్బగా మారుతోంది. మృతదేహాన్ని తరలించే వాహనం నుంచి దహన సంస్కారాలకు అవసరమైన కట్టెలు, పాడె సామగ్రి, డప్పులు, శ్మశాన ఏర్పాట్లు వరకు ప్రతి దశలోనూ డబ్బే కీలకంగా మారుతోంది.

ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం దహనానికి అవసరమైన రథం, కట్టెలకే రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చవుతోంది. డప్పులు, ఇతర ఏర్పాట్లకు మరో రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు వెచ్చించాల్సి వస్తోంది. దిన కార్యక్రమాల్లో గంగిరెద్దుల వారికి రూ.10 వేల నుంచి రూ.30 వేలు, కాటికాపరులకు రూ.10 వేల నుంచి రూ.30 వేలు, చాకలి వారికి రూ.10 వేల నుంచి రూ.20 వేలు, మంగలి వారికి రూ.5 వేల నుంచి రూ.15 వేలు, కుమ్మరి వారికి రూ.5 వేల నుంచి రూ.10 వేలు, పురోహితులకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లించాల్సి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఇతర ఖర్చులు కలిపి ఒక మరణం పేద కుటుంబంపై రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు భారం మోపుతోంది. సంపన్నుల కుటుంబాల్లో ఇదే వ్యయం వారి స్థాయిని బట్టి రెండు, మూడు రెట్లు డిమాండ్ చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

ఇటీవల కొన్ని పురపాలక సంస్థల్లో అంత్యక్రియల వ్యయాలను నియంత్రించి, సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించాలని సామాజికవేత్తలు, న్యాయవాదులు అధికారులకు వినతులు సమర్పించడం ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఇది ఒక్క ప్రాంతానికే పరిమితమైన సమస్య కాదు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి. ఈ విశ్లేషణ ఏ వృత్తిని, ఏ కులాన్ని లేదా ఏ వ్యక్తిని తప్పుబట్టడానికి కాదు. శ్మశాన సేవలు అందించే కాటికాపరులు, గంగిరెద్దుల వారు, చాకలి, మంగలి, కుమ్మరి, పురోహితులు తమ సంప్రదాయ వృత్తుల ద్వారా జీవనం సాగిస్తున్న శ్రామికులు. వారి శ్రమకు తగిన గౌరవం, న్యాయమైన పారితోషికం తప్పనిసరిగా లభించాలి.

అదే సమయంలో దుఃఖంలో ఉన్న పేద కుటుంబాల అశక్తతను కూడా సమాజం అర్థం చేసుకోవాలి. సేవకు తగిన ప్రతిఫలం ఒకటి... బాధలో ఉన్న కుటుంబంపై భరించలేని భారాన్ని మోపడం మరోటి. ఈ రెండింటి మధ్య సమతుల్యత అవసరం.

– గడగోజు రవీంద్ర చారి, రచయిత, జర్నలిస్టు.

ఈ రోజు పల్లెల్లో, పట్టణాల్లో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే... "బ్రతికున్నప్పుడు పేదవాడికి జీవన భరోసా లేదు... పోనీ చనిపోయాక్కైనా గౌరవప్రదమైన వీడ్కోలు పొందే హక్కు లేదా?"

ఇది ఊహాజనిత కథ కాదు. రోజూ అనేక కుటుంబాల జీవితాల్లో కనిపిస్తున్న వాస్తవం.

నిజమైన అభివృద్ధి అంటే కాంక్రీటు రహదారులు, ఆకాశహర్మ్యాలు, పరిశ్రమలు మాత్రమే కాదు. పేదవాడు గౌరవంగా జీవించడం, అనారోగ్య సమయంలో వైద్యం అందుకోవడం, మరణానంతరం అతని కుటుంబం అప్పుల ఊబిలో కూరుకుపోకుండా గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించగలగడమూ అభివృద్ధికే కొలమానం.

ఈ సమస్య పరిష్కారంలో ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు రావాలి. గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పట్టణాల్లో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, నగరాల్లో మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు తమ పరిధిలో అంత్యక్రియలు నిర్వహించుకోలేని పేద కుటుంబాలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందించే వ్యవస్థను రూపొందించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే పేద ప్రజలకు గౌరవప్రదమైన, అందుబాటులో ఉండే అంత్యక్రియలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఒక సమాజం గొప్పదనం అక్కడి సంపన్నుల సంపదతో కాదు... ఒక పేదవాడి కన్నీటిని ఎంత త్వరగా తుడవగలదనే దానితో కొలవాలి. మనిషి బతికున్నప్పుడు ఆకలి బాధించకూడదు. కన్నుమూశాక అతని కుటుంబాన్ని అప్పుల బాధ వెంటాడకూడదు. పేదోడికి బ్రతుకే భారం కాకూడదు... చావూ శాపం కాకూడదు. అదే నిజమైన మానవత్వం. అదే సంక్షేమ సమాజానికి అసలైన నిర్వచనం.



గడగోజు రవీంద్ర చారి. రచయిత,జర్నలిస్టు
సెల్ : 9848772232

## జైల్ బరో కార్యక్రమంలో పాల్గొనాలని కరపత్రాలు పంపిణీ



**మర్రిగూడ-సత్యనిష్ఠ**

మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో మంగళవారం ఆగస్టు 10. జరిగే జైల్ బరో కార్యక్రమంలో పాల్గొనాలని కరపత్రాలు పంపిణీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య చేశారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో జైల్ బరో కార్యక్రమం విజయవంతం చేయాలని రైతులను వ్యవసాయ కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టి రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితికి తీసుకొస్తున్నారు దానిని నిరసిస్తూ గ్రామ గ్రామాన ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు యువత మహిళా సోదరీమణులు పాల్గొనాలని అన్నారు ఎందరో పోరాటయోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారు నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడుదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలి క్విట్ ఇండియా జైల్ బరో కార్యక్రమం విజయవంతం చేయాలని రైతు కూలీలకు ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా బిజెపి ప్రభుత్వం ఉదారవాద సంస్కరణను దుందూడుకుడుగా అమలు చేస్తుంది అందులో భాగంగానే లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్ నోట్ ఫైల్.చేసింది విద్యుత్ సవరణ బిల్లు 2025 విత్తన చట్టానికి సవరణలు ప్రతిపాదించారు అదేవిధంగా గతంలో పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం12 గంటలు.అమలు చేయాలని జీవోలను విడుదల చేస్తుంది దానికి వ్యతిరేకిస్తూ పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలను కోరారు అదే విధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చి విబిజీ రామ్ జీ అనే పథకాన్ని తీసుకొస్తున్నందుకు నిరసనగా కూలీలంతా ఉద్యమంలో రావాలని ఆయన అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరి వెంకటయ్య జంగిలి లింగయ్య బొల్లోజువెంకటాచారి శిఖలం మెట్ల యాదగిరి గిరి సైదమ్మ పగిలి నాగమ్మ లప్పంగి మల్లమ్మ వీరమల్ల నరసమ్మ బొల్లోజు సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రామాపురం ఆటో ప్రమాద బాధితులను పరామర్శ

**కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ - ఆగస్టు 4 (సత్యనిష్ఠ),**

నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ నాటు కూలీలు ప్రయాణిస్తున్న ఆటో రత్నవరం సమీపంలో ప్రమాదానికి గురై పలువురు కూలీలు గాయపడిన ఘటన బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు. గాయ పడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన ప్రతి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. గాయపడిన వారందరూ త్వరగా కోలు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

## ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- **ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్**



**నల్లగొండ --ఆగస్టు 4( సత్యనిష్ఠ)**

విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూలు కులములు అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి విజయేంద్రిర బోయి కి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యం లో ప్రత్యేక వినతి 11 కోట్ల పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కట్టెల శివకుమార్ మాట్లాడుతూ పై విషయాను సారం తమరికి తెలియజేయునది. ఏమనగా రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల ఉన్నత విద్యకు దూరం కావడం జరుగుతుంది బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద బిడ్డలు ఎంతోమంది ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 2020 .2021 సంవత్సరాల నుండి ఇప్పటివరకు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు దోహదపడాలని కోరుచున్నాము ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు ఎప్పటినుండో 5000 స్కాలర్షిప్స్ ఇస్తున్నారు దానిని పదివేల రూపాయలకు ఇచ్చే విధంగా పెంచాలి ఎంబీఏ ఎంఎస్సీ విద్యార్థులకు ఎలా అయితే పూర్తి ఫీజును చెల్లిస్తున్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఎమ్మెస్సీ ఏం కం .ఎంఏ. తైతా పీజీ కోర్సులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చదివి విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శిబ ఋషి రాష్ట్ర కార్యదర్శి వలిగొండ శ్రీనివాస్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఓయూ ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు విడుదల చేస్తారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**నల్లగొండ /హైదరాబాద్- ఆగస్టు 4( సత్యనిష్ఠ )**

రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఎప్పుడు విడుదల చేస్తారో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అనేక కళాశాలలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని ఒత్తిడి తెస్తుండటంతో వారి చదువులు, భవిష్యత్తు అనిశ్చితిలో పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుగా గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్లో ఉన్న సుమారు రూ.8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మె ంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.పాత బకాయిలను పూర్తిగా చెల్లించిన తర్వాత కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజుల విషయాన్ని పరిశీలించాలని సూచిం చారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా పెండింగ్ బకాయిలన్నిం టినీ అత్యవసరంగా విడుదల చేసి విద్యార్థులకు,వారి కుటుంబాలకు ఊరట కల్పించాలని జాజుల లింగం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ కార్యదర్శి కొప్పుల చందు గౌడ్ పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- **టీఎంఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శ్రీను మాదిగ**



**నల్లగొండ/ హైదరాబాద్ -ఆగస్టు 4( సత్య నిష్ఠ)**

టీఎంఎస్ఎఫ్ తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గోసంగి శీను మాదిగ. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్య సంస్థల పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒకే పర్మిషన్ తీసుకొని నాలుగు ఐదు విద్య సమస్యలు పై చర్యలు తీసుకోవాలని పర్మిషన్ లేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని డొనేషన్ ఫీజులు నోట్ బుక్స్ పేరిట పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు తల్లి తండ్రులు నుండి ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోకల కిరణ్ మాదిగ గెట్టర్ హైదరాబాద్ ఇన్చార్జ్ చంద్రయ్య, ఖమ్మం ఇన్చార్జి అశోక్ తదిర్లు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులు,చట్టాల అమలుకై ఐక్యంగా పోరాడుదాం

- **7న సభ,8న మన్యం బంద్,9న ఆదివాసీ దినోత్సవాన్నిజయప్రదానికి ఆదివాసి సమాజం కదలాలి.**
- **విఆర్‌పురం మండల ఆదివాసి సంఘాల ఐక్యవేదిక పిలుపు**

**విఆర్‌పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా - ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని, 1/70 చట్ట పరిరక్షణ కోసం ఈనెల 7న పాడేరులో జరిగే సభకు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని, 8న జరిగే మన్యం బందును జయప్రదం చేయాలని అదేవిధంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయడం కోసం ఆదివాసీ సమాజమంతా కలిసి రావాలని విఆర్ పురం మండలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక మంగళవారం నాడు పిలుపునిచ్చింది.రేఖపల్లి ఎంపీడీఓ కార్యాలయం మీటింగ్ హాల్ ప్రాంగాణంలో జరిగిన ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక మీటింగ్ లో నాయకులు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలు చేస్తేనే మన హక్కులు చట్టాలు కాపాడబడతాయని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పులి సంతోష్ కుమార్ పూనెం ప్రదీప్ కుమార్ కారం సుందరయ్య ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పాయం లక్షణ్ రావు పొడియం రాజు కూర చిట్టిబాబు నాయక పోడు సంఘం నాయకులు చిక్కాల బాలు వీర్ల శ్రీనివాస్ రావు ఉపాధ్యాయ సంఘం నాయకులు సోడి నాగేశ్వర్ రావు పులి బొజ్జి కారం సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి పద్మనాభరెడ్డి



- **పద్మనాభరెడ్డి సేవలు చిరస్మరణీయం**

**కోదాడ - ఆగస్టు 4 (సత్యనిష్ట),** సమాజంలో అనగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు పద్మనాభరెడ్డి సేవలు చిరస్మరణీయ మని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం కోదాడ పట్టణం లోని బార్ అసోసియేషన్ కార్యాలయం లో పద్మనాభ రెడ్డి 13వ, వర్ధంతి సందర్భంగా కోదాడ ఐఏఎల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యం లో న్యాయ వాదులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మనాభ రెడ్డి న్యాయవాదిగా 50 వేలకు పైగా క్రిమినల్ కేసుల్లో పేదల తరఫున నిలబడి న్యాయం చేకూర్చారని గుర్తుచే శారు. ఐఏఎల్ వ్యవస్థాపక నాయకుడిగా సంఘ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఐ, ఏ, ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గట్ల నరసింహ రావు, సీనియర్ న్యాయవాది సాధు శరత్ బాబు, ఐ ఏఎల్ కోదాడ శాఖ కార్యదర్శి వెంకట చలం, న్యాయ వాదులు మహ్మద్ రియాజ్, సామ నవీన్ కుమార్, కంచర్ల శరత్ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దుగ్గి వెంకటేశ్, రవీందర్ తదితర న్యాయ వాదులు పాల్గొన్నారు.